# శ్రీ రామం రఘురామం

మా అమ్మమ్మ కాశీభట్ల కమలమ్మగారు రాములవారి మీద ఒక అద్భుతమయిన పాట తన శ్రావ్యమయిన గొంతుతో పాడేవారు. సాయంత్రం ఆవిడ పనులు అన్నీ అయిపోయాక మా పిల్లలందరినీ చుట్టూ కూర్చోపెట్టుకుని, తను పాడుతూ పిల్లలతో ఆ పాట పాడించేవారు.

నేను ఆ పాట మొత్తంగా మర్చిపోలేదు కానీ, పదాలు లీలగా గుర్తు ఉన్నాయి,అందుకని మా అమ్మ మాగంటి ప్రసూనగారిని అడిగితే ఇది రాసి పంపించారు.

మీరు కూడా ఆ అద్భుతమయిన పాట చదువుకుని, వీలయితే పాడుకుని ఆనందించండి.

శ్రీ రామం రఘురామం
చిన్మయరూప శ్రీఘనశ్యామం!
శ్రీ రామం రఘురామం
చిన్మయరూప శ్రీఘనశ్యామం!

కాంత్యాతీతం కరుణోపేతం
కలుషోద్భూతం కమలజనేత్రం!
శ్రీ రామం రఘురామం
చిన్మయరూప శ్రీఘనశ్యామం!



PDF created with pdfFactory trial version www.pdffactory.com

అంబుధిశయనం అంబుజనయనం
అంబాధిప మనసాంబుజచరణం!
శ్రీరామం రఘురామం
చిన్మయరూప శ్రీఘనశ్యామం!

జగదాధారం నిగమాసారం
జన్మాంతస్థితి జగదనుపాలం!
శ్రీరామం రఘురామం
చిన్మయరూప శ్రీఘనశ్యామం!

దానవహంతం మానవశాంతం
దానదయాదాక్షిణ్యగుణాంతం!
శ్రీరామం రఘురామం
చిన్మయరూప శ్రీఘనశ్యామం!

సర్వాకారం సర్వాధారం
సర్వేశ్వర సానందాకారం!
శ్రీరామం రఘురామం
చిన్మయరూప శ్రీఘనశ్యామం!



PDF created with pdfFactory trial version www.pdffactory.com

కుండలి శయనం పండితభజనం
అండజవాహన అఘనివారణం!
శ్రీరామం రఘురామం
చిన్మయరూప శ్రీఘనశ్యామం!

ధరిపరిపాలం దైన్యోన్మూలం
వరనూతన పురివాసనుపాలం!
శ్రీరామం రఘురామం
చిన్మయరూప శ్రీఘనశ్యామం!

Keywords: SrIrAm, SrIrAmam, bhakti pATalu, pillala bhakti pATalu, china pillala pATalu, jAnapada sAhityam, kASIbhaTla kamalamma gAru



PDF created with pdfFactory trial version www.pdffactory.com